

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

## అన్ని వర్గాలకు రక్షణ..భరోసా

### మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 15: మల్కాజిగిరి నియోజకవర్గం మినీ ఇండియా లాంటిదని బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్‌లో దేవాసి సమాజ్ సంఘ్, మైద్ క్షత్రియ స్వర్ణకార్ సమాజ్(మార్వాడిలు)ల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న వారికి పూర్తి రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, జార్కండ్, ఢిల్లీ, ఒడిశా, కోల్‌కత్త తదితర రాష్ట్రాలతో పాటు ఆఫ్రికన్ దేశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఇక్కడ ఉండి చదువుకుంటున్నారన్నారు. వ్యాపారం చేసుకుంటున్న మార్వాడిలకు స్థానికుల నుంచి ఇబ్బందులు వచ్చిన వెంటనే స్పందిస్తామన్నారు. అసాంఘీక శక్తులు వ్యాపారులను తరచూ బెదిరిస్తున్నట్లు గుర్తించామని, వారిని చట్టప్రకారం శిక్షిస్తామని చెప్పారు. దేశం గర్వపడేలా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయని, అందుకే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు, విదేశాల నుంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని వన్ని వర్గాల వారి రక్షణ కోసం భరోసా ఇస్తున్నారని, ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఆరోగ్య సేవలు దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రైవేటు దవాఖానకు వెళ్లి అప్పుల పాలు కావొద్దని కోరారు. ప్రజలకు పూర్తి రక్షణ..భరోసా కోసం బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, జీకే హన్మంతరావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లింగోజిగూడలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న ఓ మహిళ

## ప్రతిపక్ష నాయకులను నమ్మొద్దు

### ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 15: ఎల్బీనగర్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. బుధవారం నాగోలు డివిజన్‌లోని సౌత్ ఎండ్ పార్క్, సెవెన్ హిల్స్ కాలనీ, ద్వారకానగర్, డీపీనగర్, సాయి సప్తగిరికాలనీ, జనప్రియ ఎన్‌క్లేవ్, శ్రీసాయినగర్ సాయి రాఘవేంద్ర కాలనీ, కీర్తన ఎన్‌క్లేవ్, మధురానగర్, ధనలక్ష్మీనగర్, బృందావన్ కాలనీ, ఆదిత్యనగర్, విజయగార్డెన్స్, న్యూ అజయ్‌నగర్, అయోధ్యకాలనీ, శివానినగర్, శ్రీనివాస కాలనీ, బండ్లగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాలు, కాలనీ సమావేశాల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్‌లో బీఆర్‌ఎస్‌లో యువత చేరికల కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు వనస్థలిపురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలతో వచ్చే ప్రతిపక్ష నాయకులను నమ్మవద్దన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. ప్రజా సేవలోనే సాగుతున్న తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో రూ. 3718 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలని, అభివృద్ధి కోసం మాట్లాడకుండా ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని వస్తున్న నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో లేని ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎల్బీనగర్‌లో స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్‌గౌడ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, సుర్వీరాజు గౌడ్, ప్రమీల, మైసయ్య, సీతారాములు, ఈశ్వరయ్య గౌడ్, సతీశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కేటీఆర్ రోడ్‌షోలు

ఎన్నికలు ఏదైనా.. తిరుగులేని నేతగా
మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక గుర్తింపు

గ్రేటర్ రాజకీయాలపై తనదైన ముద్ర

రెండు పర్యాయాలు సొంతంగా..
మేయర్ స్థానాన్ని
దక్కించుకోవడంలో ముఖ్య భూమిక

2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ
సత్తా చాటిన మంత్రి కేటీఆర్

నేటి నుంచి 20 వరకు
గ్రేటర్ ప్రచారంలో యువనేత

రోజుకు రెండు నుంచి
మూడు నియోజకవర్గాల్లో రోడ్ షోలు



సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ): గ్రేటర్ రాజకీయాలపై మంత్రి కేటీఆర్‌ది చెరగని ముద్ర. ఎన్నికలు ఏదైనా ఆయన మ్యాజిక్ ఫలించాల్సిందే.. తారక మంత్రం పారాల్సిందే.. ఎప్పటికప్పుడు వ్యూహాలు రచిస్తూ ముందుకు కదలడం..నగర పార్టీ కార్యకలాపాల్లో అన్నీ తానై వ్యవహరిస్తూ అందరినీ కలుపుకొనిపోతూ క్యాడర్‌లో ధైర్యాన్ని నూరిపోయడం..నేనున్నానంటూ.. ప్రజలకు భరోసా ఇవ్వడం, గ్రేటర్‌లో తలపండిన రాజకీయ నేతలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాల కలిగిన నేతగా మంత్రి కేటీఆర్ గుర్తింపు సాధించారు. మోడ్రన్ లీడర్‌గా పేరు తెచ్చుకుని కేటీఆర్ తన వాగ్ధాటితో అనతికాలంలోనే విశ్వనగర విజన్ నేతగా అన్ని వర్గాలను ఆకట్టుకున్నారు. అంతేకాదు పార్టీని కానీ తనను కానీ వ్యక్తిగతంగా విమర్శిస్తే..తనదైన శైలిలో పంచ్‌లు వేసి దిమ్మ తిరిగేలా చేస్తారు. చమత్కారాలతో నవ్వులు పూయిస్తారు. సాటి మనిషికి సాయపడి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. మోడ్రన్ లీడరే కాదు.. పురపాలక శాఖ మంత్రిగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలోనూ తనదైన మార్కును ప్రదర్శించారు. తొమ్మిదిన్నరేండ్లలో విశ్వనగర విజన్‌కు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారు. ప్రాంతాలను, పరిస్థితులకు తగ్గట్టుగా తన అహాభావాలను ప్రదర్శించి.. అందరినీ ఆకట్టుకుంటారు. ఇవన్నీ కలగలుపుతూ ఒంటి చేత్తో గతంలో గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 99 స్థానాలు, 2018 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 24 నియోజకవర్గాలకు గానూ 14 స్థానాల్లో విజయదుంధుబి మోగించడంలో అన్నీ తానై నడిపించిన యువనేతగా కేటీఆర్ కింగ్‌మేకర్ అయ్యారు. 2020 డిసెంబర్‌లో జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ బల్దియా పీఠంపై గులాబీ జెండాను ఎగరవేయడంలో తనదైన మార్కు ప్రదర్శన కనబడింది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ బాధ్యత తీసుకున్నారు. ఈ మేరకు నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు గ్రేటర్‌లో తొలివిడతగా 11 నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. రోజుకు రెండు నుంచి మూడు నియోజకవర్గాల చొప్పున బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొననున్నారు.

### కూకట్‌పల్లి, కుత్బు ల్లాపూర్‌లో షెడ్యూల్..

కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుతో కలిసి మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొంటారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో పర్వత్‌నగర్‌కు చేరుకుని.. అక్కడి నుంచి వివేకానంద నగర్, కుభా మజీద్‌చౌరస్తా జేకే పాయింట్, హజీ మస్తాన్ చౌరస్తా పంకా, మోతీనగర్, మూసాపేట, ఖైత్లాపూర్ రోడ్, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ మీదుగా టెంపుల్ బస్టాప్, రెమెడీ హాస్పిటల్ రోడ్ మీదుగా కూకట్‌పల్లి వై జంక్షన్ దాటి బాలానగర్ ఫ్లై ఓవర్ నుంచి శోభన చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించనున్నారు. మధ్యలో మంత్రి కేటీఆర్ కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. ఆ తర్వాత రాత్రి 8 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేరుకుంటారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహిస్తారు. ఐడీపీఎల్ చౌరస్తా, షాపుర్‌నగర్ సాగర్ హోటల్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు.

**కేటీఆర్ రోడ్‌షో వివరాలు**
(రోజూ సాయంత్రం 5 నుంచి 10 గంటల వరకు)

| తేదీ | నియోజకవర్గాలు |
|---|---|
| 16 | కూకట్‌పల్లి /కుత్బు ల్లాపూర్ |
| 17 | జూబ్లీహిల్స్/ఖైరతాబాద్ |
| 18 | నాంపల్లి/ |
| | గోషామహల్ /సికింద్రాబాద్ |
| 19 | అంబర్‌పేట/ముషీరాబాద్ |
| 20 | ఉప్పల్ /ఎల్బీనగర్ |

## మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

### డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్



తుకారాంగేట్ రియో పాయింట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పద్మారావు గౌడ్

అడ్డగుట్ట, నవంబర్ 15 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సికింద్రాబాద్‌లో నిర్వహించే రోడ్‌షోను విజయవంతం చేయాలని కార్పొరేటర్లకు, పార్టీ శ్రేణులకు డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 18న మంత్రి కేటీఆర్ రోడ్‌షో ఉన్న నేపథ్యంలో బుధవారం తుకారాంగేట్ రియో పాయింట్ పరిసర ప్రాంతాలను పద్మారావు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్‌షో ఏర్పాట్లపై అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో పాటు నేలతో చర్చించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ 18న సికింద్రాబాద్, గోషామహల్ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించి.. బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి ప్రచారం చేస్తారన్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రదేశాల్లో రోడ్‌షోకు సంబంధించిన సభలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుపుతున్నామని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌ది ఆదర్శవంతమైన పాలన

### మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 15 :సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని మహేశ్వరం అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని దావుద్‌గూడ, పెద్దమ్మతండా, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, బాచుపల్లి, జైత్వారం, కొత్తగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ... గడచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఎంతో అభివృద్ధి చేశానని, తనను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముచ్చర్ల గేటు వరకు మెట్రోను తీసుకొస్తానని , మెడికల్ కళాశాలను పూర్తి చేస్తానని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి జరుగాలంటే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని మంత్రి సబితాఇంద్రారెడ్డి కోరారు. జడ్పీటీసీ జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.